ONE click
ePaper
www.shanmukhavelugu.com



RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక



Good for Health
Best for Readers



PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 200

బుధవారం 29 జూలై 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.


## మంత్రి పదవికి నారా లోకేశ్ వెంటనే రాజీనామా చేయాలి: రోజా



**డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయన్న రోజా**

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 28)
డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల నిర్వహణలో భారీగా అక్రమాలు, కుంభకోణం జరిగాయంటూ మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పై నిప్పులు చెరిగారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం సెకండ్ గేట్ వద్ద ▶2లో

## కుప్పంలో కొనసాగుతున్న నారా భువనేశ్వరి పర్యటన..




**క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ ప్రారంభం**

**కుప్పంలో రెండో రోజు పర్యటించిన నారా భువనేశ్వరి**

**క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ తో పాటు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన వైనం**

**కుప్పానికి 30 పరిశ్రమలు తెచ్చి వేలాది ఉద్యోగాలు కల్పిస్తామన్న భువనేశ్వరి**

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 28)
ముఖ్యమంత్రి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి కుప్పం నియోజకవర్గంలో తన పర్యటనను రెండో రోజు కొనసాగించారు. ఈ సందర్భంగా ఆమె పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, స్విమ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ కేంద్రాన్ని, టీఎన్ఎస్ఎఫ్ నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ▶మిగతా 2లో

## జనసంద్రమైన సింహాచలం.. వేడుకగా 32 కిలోమీటర్ల గిరి ప్రదక్షిణ

**ప్రారంభమైన సింహాచలం గిరి ప్రదక్షిణ మహోత్సవం**

**అప్పన్న నామస్మరణతో కిటకిటలాడుతున్న 32 కి.మీ. మార్గం**

**10 లక్షల మందికి పైగా పాల్గొంటారని అధికారుల అంచనా**

**భక్తుల కోసం భారీ ఏర్పాట్లు.. డ్రోన్లతో పోలీసుల పర్యవేక్షణ**

**స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అన్నదానం, మంచినీటి పంపిణీ**



(షణ్ముఖ వెలుగు,విశాఖపట్నం,జూలై 01)
ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రం సింహాచలంలో శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి గిరి ప్రదక్షిణ మహోత్సవం అంగరంగ వైభవంగా ▶2లో

# ఏపీపై ఎల్‌నినో పంజా...

## సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

**ఏపీపై ఎల్‌నినో తీవ్ర ప్రభావం.. జూలైలో 69 శాతం లోటు వర్షపాతం**

**రానున్న నెలల్లో 40 శాతం వరకు వర్షాభావ పరిస్థితులు**

**పత్తి, వరి పంటలపై ప్రభావం.. 122 మండలాలను గుర్తించిన ప్రభుత్వం**

**పంటల రక్షణకు అత్యవసర ప్రణాళిక.. ప్రత్యామ్నాయాలపై దృష్టి**

**పశుగ్రాసానికి కొరత లేదు.. 5 నెలలకు సరిపడా నిల్వలు సిద్ధం**





2

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 28)
ఆంధ్రప్రదేశ్‌పై ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా చూపుతోంది. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

## పేపర్ లీకేజీల నిరోధానికి కఠిన చట్టం.. రూ.10 కోట్ల వరకు జరిమానా

**లోక్‌సభలో పేపర్ లీకేజీ నిరోధక బిల్లుపై చర్చ**

**వ్యవస్థీకృత ముఠాలకు రూ.10 కోట్ల వరకు జరిమానా విధించే ప్రతిపాదన**

**నేరానికి పాల్పడిన వారికి 10 ఏళ్ల వరకు జైలు శిక్ష**

**కేసుల విచారణకు ఫాస్ట్-ట్రాక్ కోర్టుల ఏర్పాటు**



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, జూలై 28)
పార్లమెంటులో గత కొన్ని రోజులుగా నెలకొన్న ప్రతిష్ఠంభన తొలగిపోయింది. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, ప్రవేశ పరీక్షల్లో పేపర్ లీకేజీలను అరికట్టడమే లక్ష్యంగా రూపొందించిన 'యాంటీ పేపర్ లీక్ బిల్లు'పై మంగళవారం లోక్‌సభలో చర్చ ప్రారంభమైంది. నీట్ పేపర్ లీక్ వివాదంపై విపక్షాల ఆందోళనలతో స్తంభించిన సభా కార్యక్రమాలు తిరిగి యథాస్థితికి చేరుకున్నాయి. ఈ బిల్లును సోమవారం సభలో ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, మంగళవారం నాటి చర్చను ప్రారంభించారు. విద్యార్థులు, యువత భవిష్యత్తు పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఈ బిల్లు ఒక నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. పేపర్ లీకేజీలు ప్రస్తుతం వ్యవస్థీకృత నేరాలుగా మారాయని, గత ప్రభుత్వాల హయాంలోనూ ▶2లో

## నిరసన కాదు కృతజ్ఞత ర్యాలీ: వైసీపీకి నారా లోకేశ్ ఘాటు కౌంటర్

**లోకేశ్ పర్యటనలో అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన తెలిపారంటూ వైసీపీ విమర్శలు**



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 28)
తన పెనమలూరు పర్యటనలో అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన తెలిపారంటూ వైసీపీ చేస్తున్న ఆరోపణలపై ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు 'అమ్మ ఒడి' పథకాన్ని నిరాకరించి తీవ్ర ద్రోహం చేశారని ఆయన మండిపడ్డారు.

ప్రస్తుత కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీల పిల్లలకు కూడా 'తల్లికి వందనం' పథకాన్ని వర్తింపజేస్తూ నిర్ణయం తీసుకోవడంతో... వారు సంతోషంతో తనకు ధన్యవాదాలు తెలిపేందుకు ర్యాలీగా వచ్చారని లోకేశ్ స్పష్టం చేశారు. అంగన్‌వాడీలు తెలిపిన కృతజ్ఞతా ప్రదర్శనను వైసీపీ నేతలు వికృత ఆలోచనలతో నిరసనగా చిత్రీకరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

సోషల్ మీడియా వేదికగా అసలైన చిత్రాలు, వైసీపీ తప్పుడు ప్రచారం చేసిన ఫోటోలను పంచుకున్న లోకేశ్... విపక్షాల 'ఫేక్ న్యూస్' ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజలకు, అంగన్‌వాడీలకు మేలు జరుగుతుంటే ఓర్వలేకనే ప్రతిపక్షం ఇలాంటి అసత్య ప్రచారాలకు ఒడిగడుతోందని విమర్శించారు.

## రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ 45 రోజుల ఇంటింటి ప్రచార కార్యక్రమం




**కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన సందర్భంగా టీడీపీ ప్రచారం**

**ప్రభుత్వ విజయాలను వివరిస్తూ, సమస్యలు తెలుసుకుంటున్న నేతలు**

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 28)
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ (టీడీపీ) రాష్ట్రవ్యాప్తంగా భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేశ్ పిలుపు మేరకు 45 రోజుల పాటు 'ఇంటింటి ప్రచారం' నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు రాష్ట్రంలోని ప్రతి ఇంటినీ పలకరిస్తూ ప్రజలతో మమేకమవుతున్నాయి.
ఈ ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, ▶మిగతా 2లో

## సామాన్యుడిని ఆదుకునేలా తక్కువ ధరకే బియ్యం అమ్మకాలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 28)
'తక్కువ ధరకే బియ్యం అమ్మకాలు చేపట్టాలని పౌరసరఫరాలశాఖ నిర్ణయించడం అభినందనీయం. బహిరంగ మార్కెట్లో పెరుగుతున్న బియ్యం ధరల నుంచి సామాన్యుడికి సాంత్వన చేకూర్చేలా ఈ నిర్ణయం తీసుకున్నారు' అని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'రాష్ట్రంలోని 130 రైతు బజార్లు, 500 రైసు మిల్లర్ల ప్రత్యేక కౌంటర్లలో ఆగస్టు ఒకటి నుంచి ఈ చౌక బియ్యం ప్రజలకు అందుబాటులో ఉంటాయి. బీపీటీ సూపర్ ఫైన్ బియ్యం కిలో రూ.52, గ్రేడ్ 1 పచ్చిబియ్యం (రా రైస్) రూ.50కు అందుబాటులో ఉంచేలా ఏర్పాట్లు చేశారు' అని పవన్ పేర్కొన్నారు.




## పదిలోనే నా జీవితంలో మార్పొచ్చింది

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 28)
'పది, ఇంటర్ చదివే సమయంలోనే నా జీవితంలో మార్పు వచ్చింది. విద్యార్థులకు పదోతరగతి చాలా ముఖ్యం. ఇప్పుడు మంచి మార్కులు తెచ్చుకుంటేనే భవిష్యత్తు బాగుంటుంది. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కల్పన బాధ్యత ప్రభుత్వం చూసుకుంటుంది. మీరు చేయాల్సిందల్లా బాగా చదవడమే' అంటూ మంత్రి నారా లోకేశ్ పదో తరగతి విద్యార్థులకు ఉద్బోధించారు. కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు మండలం పునాదిపాడులో ప్రవాసాంధ్రుడు పోలవరపు మాధవరావు, ఆయన కుటుంబసభ్యులు ఇచ్చిన రూ.1.20 కోట్ల విరాళంతో నిర్మించిన ప్రభుత్వ హైస్కూల్ ప్లస్ బాలికల జూనియర్ కళాశాల భవనాన్ని లోకేశ్ ప్రారంభించారు. అనంతరం పాఠశాలలోని వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. ▶మిగతా 2లో

## 'మీ మార్ట్'ల ద్వారా తక్కువ ధరలకే నిత్యావసర సరకులు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 28)
రేషన్ కార్డుదారులకు తక్కువ ధరలకే నాణ్యమైన నిత్యావసర సరకులను అందించటానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ హెచ్.కన్నబాబుతో కలిసి దిల్లీలో నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్ ఫోరం (ఎన్‌సీసీఎఫ్) ఎండీ అనిస్ జోసెఫ్‌తో ఎంఓయూ కుదుర్చుకున్నారు. ఏపీ వ్యాప్తంగా రేషన్ డిపోల ద్వారా 1,000 'మీ మార్ట్'లను అందుబాటులోకి తీసుకురానున్నారు. తొలివిడతగా పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లోని రేషన్ దుకాణాల ద్వారా సుమారు 70 రకాల నిత్యావసర వస్తువులను విక్రయించనున్నారు. ఈ నిర్ణయం వల్ల వినియోగదారులకు ప్రయోజనం చేకూరటమే కాకుండా రేషన్ డీలర్లకు ఉపాధి, అదనపు ఆదాయం లభిస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.




ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
29.07.26 బుధవారం


## శ్రీపతి నగర్ చిన్నారులకు అండగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

### మరో వారం రోజుల్లో శ్రీపతి నగర్ స్కూల్ కు అనుమతులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 28)

సోమవారం ఉదయం జిల్లా విద్యాశాఖ అధికారి సామ సుబ్బారావు పొదిలి నగర పంచాయతీలోని శ్రీపతి నగర్ని సందర్శించి పొదిలి మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా నిర్మించిన స్కూల్ భవనానికి అనుమతులు రాక పోవడంతో వారి అభ్యర్ధన మేరకు ఆ భవనాన్ని పరిశీలించారు. అనంతరం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కాటూరి నారాయణ బాబు, గౌరవ చైర్మన్ ముప్వల పార్థసారథి, జిల్లా అధ్యక్షులు కాకునూరి ఎలమందరెడ్డి, పొదిలి మండల అధ్యక్షులు సోమిశెట్టి చిరంజీవి, కార్యదర్శి చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు, ▶4లో

## ఎమ్మార్వో గారు ఇదెక్కడి న్యాయం సార్...!

### అనర్హులకు ఇళ్ల పట్టాలా?



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జూలై 28)

వేలమూరిపాడు గ్రామ ఎస్సీ కాలనీలో ఇళ్ల స్థలాల పంపిణీపై వివాదం నెలకొంది. అర్హులైన తమను పక్కనపెట్టి టీడీపీకి చెందిన వారికి ఇళ్ల స్థలాల పట్టాలు మంజూరు చేశారంటూ పలువురు గ్రామస్థులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న తమకు పట్టాలు ఇవ్వకుండా, ఇప్పటికే ఇళ్లు ఉన్నవారికే కొత్తగా స్థలాలు కేటాయించడం ఏ న్యాయమని వారు ప్రశ్నించారు. ఈ విషయంపై వివరణ కోరేందుకు తహసీల్దార్ శ్రీచరణ్ను కలవడానికి వచ్చినప్పటికీ, ఆయన సెలవులో ఉండటంతో నిరాశకు గురయ్యామని తెలిపారు. తాము వైసీపీకి చెందిన వారమనే కారణంతోనే తమకు అన్యాయం జరిగిందని ఆందోళనకారులు ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో అర్హులందరికీ సమానంగా న్యాయం ▶4లో

## ఎల్ నినో ప్రభావం ఎదుర్కొనేందుకు సమిష్టిగా పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ పి రాజబాబు

### రైతులు, ప్రజలను భాగస్వాములను చేస్తూ నీటి వనరుల సంరక్షణకు చర్యలు

### క్షేత్రస్థాయిలోనే అందుబాటులో ఉండాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూలై 28)

ప్రస్తుత ఎల్నినో పరిస్థితుల దృష్ట్యా వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున, రాబోయే రోజుల్లో సంభవించే నీటి కొరతను అధిగమించడానికి జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ పిరాజబాబు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి మండల స్థాయి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఆయన ఎలినో ప్రభావంపై సమీక్ష జరిపి, అధికారులకు సమగ్ర మార్గదర్శకాలను జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలినో ప్రభావం అనేది కేవలం ఏదో ఒక శాఖకు పరిమితమైన అంశం కాదని, ప్రతి శాఖ అధికారీ దీనిని తమ ప్రాథమిక బాధ్యతగా స్వీకరించి క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని స్పష్టం చేశారు. నీటి నిర్వహణలో నీటిపారుదల (ఇరిగేషన్) శాఖ పాత్ర అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని రకాల వాటర్ ట్యాంకులు, నీటి నిల్వ వనరులు మరియు సరఫరా పైప్లైన్ లీకేజీలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఒక చుక్క నీరు కూడా వృథా కాకుండా తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వ్యవసాయ, పంచాయతీ అభివృద్ధి అధికారులు సంయుక్తంగా వ్యవహరిస్తూ రైతాంగానికి సరైన దిశానిర్దేశం చేయాలన్నారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఎక్కువ నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా, తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలు వేసేలా రైతుల్లో చైతన్యం తేవాలన్నారు. అంతేకాకుండా

4

## పొగాకు రైతులకు అండగా సీఎం చంద్రబాబు

### కీలక నిర్ణయంపై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృతజ్ఞతలు

### ధరల స్థిరీకరణకు రూ.188 కోట్ల ఉమ్మడి నిధి

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త నిర్ణయం

### రైతాంగం తరఫున సీఎంకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే సాంబన్న



(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూలై 28)

రాష్ట్రంలోని పొగాకు రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన నిరంతర కృషి ఫలించింది. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ అదనపు సెక్రటరీ నితిన్ కుమార్ యాదవ్, డైరెక్టర్ మౌనికా గౌర్లతో సీఎం చంద్రబాబు ఇటీవల నిర్వహించిన సమావేశంలో పొగాకు రైతుల సమస్యలపై సమగ్రంగా చర్చించారు. వడ్డీ లేని వర్కింగ్ క్యాపిటల్ రుణాలు, ప్రోత్సాహకాలు, ధర లోటు భర్తీ వంటి ప్రతిపాదనలపై కేంద్ర ప్రతినిధులతో సీఎం విస్తృతంగా చర్చించి, రైతులకు నష్టం వాటిల్లకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ చర్చల ఫలితంగా సీఎం చంద్రబాబు నాయుడు నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్లో పొగాకు ధరల స్థిరీకరణకు సంబంధించి కీలక నిర్ణయం వెలువడింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా రూ.188 కోట్లు భరించేందుకు సంసిద్ధత వ్యక్తం చేశాయి. దీని ద్వారా 94 మిలియన్ కేజీల పొగాకు కొనుగోళ్లకు మద్దతు లభించడమే కాకుండా, ధరల లోటు భర్తీ కింద రైతులకు కిలోకు రూ.20 అదనంగా అందనుంది. పొగాకు నాణ్యతను బట్టి బ్రైట్ రకం కిలో రూ.240, మీడియం రకం రూ.190, లో గ్రేడ్ రకం రూ.110 కంటే తగ్గకుండా చర్యలు (తరువాయి 4లో...)

## పొగాకు రైతుల నిరసన కార్యక్రమం పై రైతు సంఘాల నాయకులతో ఎస్పీ సమావేశం

### నిరసన కార్యక్రమంలో పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 28)

పొగాకు రైతులు చేపట్టనున్న నిరసన కార్యక్రమం నేపథ్యంలో మంగళవారం జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో రైతు సంఘాల నాయకులతో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్రాజు పోలీసు అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతియుతంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసేందుకు ప్రతి ఒక్కరికీ హక్కు ఉన్నప్పటికీ, నేషనల్ హై రోడ్డు దిగ్బంధం చేయడం, ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కార్యక్రమాలకు పోలీసు శాఖ నుంచి ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. రైతుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే ప్రక్రియలో పోలీసు శాఖ అవసరమైన సహకారం అందిస్తుందని తెలిపారు. నిరసన కార్యక్రమంలో పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని, అసాంఘిక శక్తులు చొరబడే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని రైతు సంఘాల నాయకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే జాతీయ రహదారుల దిగ్బంధం చేయకుండా, సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ పద్ధతుల్లో నిరసనను వ్యక్తం చేయాలని సూచించారు.






4

## వైసీపీ పాలనలో ఎస్సీ సంక్షేమం నిర్వీర్యం

### దళితుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### మాదిగ కార్పొరేషన్ చైర్పర్సన్ ఉండవల్లి శ్రీదేవి

### ఎస్సీ సబ్ప్లాన్ నిధుల దుర్వినియోగం పై తీవ్ర విమర్శలు

### అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని బలహీనపరిచారని ఆరోపణ

### రూ.360 కోట్లతో ఎస్సీ యువతకు స్వయం ఉపాధి యూనిట్లు

### గురుకులాల్లో నీట్, ఐఐటీ శిక్షణకు ప్రాధాన్యం

### దళిత సంఘాల నాయకులతో, వివిధ పార్టీల నాయకులతో మీటింగ్

### గతంలో మిగిలిపోయిన వాహనాల పరిశీలన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 28)

గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎస్సీ సంక్షేమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని, ఎస్సీ సబ్ప్లాన్ నిధులను దుర్వినియోగం చేయడం ద్వారా దళితుల అభివృద్ధిని అడ్డుకుందని మాదిగ కార్పొరేషన్ చైర్పర్సన్ ఉండవల్లి శ్రీదేవి తీవ్ర విమర్శలు చేశారు. మంగళవారం స్థానికంగా దళిత సంఘాల నాయకులతో వివిధ పార్టీల దళిత సంఘాల నాయకులు తో సమావేశం నిర్వహించిన అనంతరం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, గత ఐదేళ్లలో ఎస్సీల సంక్షేమానికి ఉద్దేశించిన అనేక కార్యక్రమాలు లక్ష్యానికి దూరమయ్యాయని ఆరోపించారు. ఎస్సీ సబ్ప్లాన్ నిధులను దళితుల సంక్షేమానికి కాకుండా ఇతర అవసరాలకు మళ్లించడం వల్ల ఎస్సీల సామాజిక, ఆర్థిక అభివృద్ధి తీవ్రంగా దెబ్బతిన్నదని ఆమె అన్నారు. అలాగే ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించిన రుణాల వసూళ్లపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, రుణాల రికవరీ లేకపోవడం వల్ల కొత్త లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసే పరిస్థితి దెబ్బతిన్నదని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరుతో అమలవుతున్న విదేశీ విద్యా పథకాన్ని జగన్ పేరుతో మార్చి, ఆ పథకాన్ని నిర్వీర్యం చేశారని ఆరోపించారు. దీంతో విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే పేద ఎస్సీ విద్యార్థులు నష్టపోయారని అన్నారు. విద్యా రంగంలో కూడా గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. 'నాడు-నేడు', మధ్యాహ్న భోజన పథకం, అమ్మఒడి వంటి పథకాల అమలులో తీవ్ర అవ్యవస్థ నెలకొనడంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా (తరువాయి 4లో...)



## మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 28)

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్‌రెడ్డి మంగళవారం తాడేపల్లిలోని వారి స్వగృహం నందు గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి అన్నా రాంబాబు, వారి తనయుడు అన్నా కృష్ణ చైతన్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రధాని పర్యటన ఏర్పాట్ల పై ఎమ్మెల్యే ఇంటూరి సమావేశం







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 28)

ఆగస్టు 1వ తేదీన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించనున్నారు. ప్రారంభ వేడుక ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట అసెంబ్లీ నియోజకవర్గానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని ఇన్చార్జిగా నియమించారు. ఈ నేపథ్యంలో నరసన్నపేటలో స్థానిక ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తితో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం సమావేశమయ్యారు. రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా జరుగుతున్న వేడుకకు జనసమీకరణ, రవాణా సౌకర్యం, ఇతర ఏర్పాట్లపై చర్చించారు. నరసన్నపేట నియోజకవర్గంలో అన్ని మండలాల నుంచి సభకు పెద్ద ఎత్తున తరలివెళ్లేలా స్థానిక నేతలకు పలు సూచనలు చేశారు. మండలాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలందరూ సమిష్టిగా పనిచేసి, ప్రధాని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు కోరారు. సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే రమణమూర్తి కుమార్తె అర్చన, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు మూడు నెలలు జీతాలు ఇవ్వాలని ధర్నా





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 28)

ఒంగోలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు వేతనాలు వెంటనే ఇవ్వాలని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి సుబ్బారావు అన్నారు. వేతనాలు ఇవ్వాలని కోరుతూ జిజిహెచ్ వద్ద ధర్నా నిర్వహించారు. జిజిహెచ్ లో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న తమకు మూడు నెలల నుంచి వేతనాలు ఇవ్వక ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఏజెన్సీ వారు ఎప్పటికప్పుడు వేతనాలు మీ అకౌంట్లో జమ చేస్తామని చెప్తున్నారు తప్ప ఇంతవరకు అమలు జరగలేదన్నారు. పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తూ అనేక రకాల సేవలు రోగులకు అందిస్తున్నామని జిజిహెచ్ పరిశుభ్రతగా ఉంటుందంటే కార్మికుల చలవేనని అలాంటి కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా యాజమాన్యం ఇబ్బంది పెడుతుందని అధికారులు దృష్టికి తీసుకు వెళ్లిన ఎంతవరకు పరిష్కారం కాలేదని అన్నారు. రెండు నెలలు జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని, జీతాలు వెంటనే ఇవ్వాలని గతంలో ధర్నా చేసిన సందర్భంలో తాత్కాలికంగా ఒక నెలకు జీతాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చి అది కూడా ఇంతవరకు అములు కాలేదన్నారు. ఇప్పుడు మూడు నెలల వేతనాలు ఇవ్వవలసిన పరిస్థితి వచ్చిందన్నారు. జీతాలు లేక ఆకలితో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఏజెన్సీల ద్వారా వెంటనే తమకు వేతనాలు అందించాలని వారు కోరారు.

## ప్రతి మొక్కతో పచ్చని భవిష్యత్తుకు బాట ప్రకృతి పరిరక్షణే లక్ష్యంగా సయ్యద్ రఫీ

(షణ్ముఖ వెలుగు, కంభం, జూలై 28)




మండలంలోని లక్ష్మికోట గ్రామానికి చెందిన సయ్యద్ రఫీ ప్రకృతి పరిరక్షణకు విశేష కృషి చేస్తున్నారు. “ఒక చెట్టు-ఒక జీవితం- ఒక భవిష్యత్తు” అనే సందేశంతో మొక్కలు నాటి వాటి సంరక్షణ పై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని ఆయన పిలుపునిస్తున్నారు. గ్రీన్ స్పోర్ట్స్ మ్యాన్ ఆఫ్ ఇండియా పేరుతో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తూ, యువతలో పచ్చదనంపై చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తున్న సయ్యద్ రఫీ సేవలను స్థానికులు అభినందిస్తున్నారు. “చెట్టు నాటడం మన బాధ్యత-భవిష్యత్తు మన హక్కు” అనే సందేశంతో ఆయన చేస్తున్న కార్యక్రమాలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయి.

# వైసీపీ పాలనలో ఎస్సీ సంక్షేమం నిర్వీర్యం









పోయిందని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం మాత్రం పేదల సంక్షేమమే లక్ష్యంగా ఎన్‌టీఆర్ ఆశయాలను అమలు చేస్తోందని ఆమె తెలిపారు. ‘తల్లికి వందనం’, ‘డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం’, ‘సర్వేపల్లి రాధాకృష్ణ విద్యాదీవెన’ వంటి పథకాల ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఇవి నాణ్యమైన విద్యకు బలమైన పునాదులుగా నిలుస్తాయని పేర్కొన్నారు. అలాగే ఎన్‌టీఆర్ విద్యోన్నతి పథకం ద్వారా యూజీ నుంచి పీజీ వరకు చదివే ఎస్సీ విద్యార్థులకు ప్రోత్సాహం అందించడంతో పాటు విదేశీ విద్యకు అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. భూమి కొనుగోలు వంటి ఆర్థిక సాధికారత కార్యక్రమాలను కూడా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు నీట్, ఐఐటీ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆమె చెప్పారు.

పేద విద్యార్థులు దేశస్థాయి పోటీల్లో రాణించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీలకు కేటాయించిన షాపింగ్ కాంప్లెక్స్‌లను ఆధునీకరిస్తున్నామని తెలిపారు. వాటిని ఆదాయ వనరులుగా అభివృద్ధి చేసి ఎస్సీల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి రూ.360 కోట్లతో ఎస్సీ యువతకు ఇన్నోవా కార్లు, జేసీబీలు, ఆటోలు తదితర స్వయం ఉపాధి యూనిట్లు అందించే భారీ ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. ఉపాధి అవకాశాలు పెంచి దళిత యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అదనంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా జాతీయ స్థాయి ఆర్థిక సహాయం పొందేందుకు చర్యలు కొనసాగుతున్నాయని, కేంద్ర నిధులను తీసుకొచ్చి మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. గత ప్రభుత్వం ఎస్సీల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసి దళితుల అభివృద్ధిని అడ్డుకుందని

ఆరోపించిన మాదిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్, కూటమి ప్రభుత్వం మాత్రం విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారత, నైపుణ్యాభివృద్ధి వంటి అన్ని రంగాల్లో ఎస్సీల సమగ్ర అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఇడి కె అర్జున్ నాయక్, దళిత సంఘాల నాయకులు, వివిధ పార్టీల దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం చైర్మన్ ని అధికారులు, సంఘాల నాయకులు సత్కరించారు.

## ఎల్ నినో ప్రభావం ఎదుర్కొనేందుకు సమిష్టిగా పనిచేయాలి



మార్కెట్‌లో మంచి ధర లభించే పంటల ఎంపికపై వారికి తగిన సహాయ సహకారాలు అందించాలన్నారు. జిల్లాలో ఉన్న 44 బయో రీసోర్స్ సెంటర్లను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, ప్రకృతి వ్యవసాయం పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆసరాగా నిలిచేందుకు రాబోయే మూడు నెలల పాటు విబిజీ రాంజీ పథకం ద్వారా నిరంతరం పనులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎలినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశామని, సవరణల అనంతరం దీనిని త్వరలోనే అన్ని శాఖలకు సర్క్యులేట్ చేస్తామని ఆయన వెల్లడించారు. ఇదే సమయంలో, గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ అత్యవసరమని కలెక్టర్ పునరుద్ఘాటించారు. ఎలినో వల్ల భూగర్భ జలాలు క్షీణించి తాగునీటి లభ్యత తగ్గే ప్రమాదం ఉన్నందున గ్రామ సభలు, రైతు సదస్సులు నిర్వహించి ప్రజలను, రైతులను ఈ ప్రక్రియలో భాగస్వాములను చేయాలన్నారు. గ్రామ పంచాయతీల్లో నీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కుళాయిలను అనవసరంగా తెరిచి ఉంచకుండా అవసరమైన మేరకు మాత్రమే నీటిని ఉపయోగించుకోవాలని ప్రజలను కోరారు. తాగునీటిని వాహనాలు కడగడానికి, రోడ్లు మరియు ఇళ్ల ముందు చల్లడానికి వృథా చేయకూడదని, గృహ అవసరాలకు వాడిన నీటిని చెట్లకు, తోటలకు మళ్లించేలా చూడాలన్నారు. వర్షపు నీటిని భవిష్యత్తు అవసరాల కోసం సంరక్షించేందుకు రూఫ్ టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ విధానాలను ప్రోత్సహించాలని, పాత బావులు, చేతి బావులను మరమ్మతు చేసి వినియోగంలోకి తీసుకురావడంతో పాటు చెరువులు, కుంటలను శుభ్రం చేసి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలని ఆదేశించారు. అక్రమ నీటి కనెక్షన్లు చట్టరీత్యా నేరమని, నీటి లీకేజీలు కనిపిస్తే వెంటనే గ్రామ పంచాయతీ సిబ్బందికి సమాచారం అందించేలా గ్రామాల్లో మైక్ అనౌన్స్‌మెంట్లు, అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు, యువకులు, గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా నీటి పొదుపును ఒక ఉద్యమంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. అందరి సహకారంతోనే మన గ్రామాన్ని, మన నీటి వనరులను కాపాడుకోగలమని, నేడు ఆదా చేసే ప్రతీ నీటి బొట్టు రేపటి మన తాగునీటి భద్రతకు పునాది అని తెలుపుతూ నీటిని ఆదా చేస్తూ భవిష్యత్తును కాపాడుకుందామని జిల్లా కలెక్టర్ పి. రాజబాబు జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మార్వో గారు ఇదెక్కడి న్యాయం సార్...!

జరిగేదని పేర్కొన్నారు. ఇళ్ల స్థలాల కేటాయింపుపై సమగ్ర విచారణ జరిపి అర్హులైన తమకు వెంటనే పట్టాలు ఇవ్వాలని, లేదంటే కలెక్టరేట్‌ను ముట్టడి చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



## యుపీహెచ్‌సీలు తనిఖీ



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 28)

మార్కాపురం జిల్లా డీఎంవో రాహుల్, కనిగిరి యుపీహెచ్‌సీ ఇందిరా కాలనీ, గార్లపేట యుపీహెచ్‌సీలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా అన్ని రికార్డ్స్ తనిఖీ చేశారు. ల్యాబ్‌కు సంబంధించిన రిజిస్టర్స్, పరికరాలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా సీజనల్ వ్యాధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ రామాంజనేయులు, టీవీ సూపర్వైజర్ బాబురావు, హెల్త్ అసిస్టెంట్స్ రామకృష్ణ, నాగరాజు , ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పొగాకు రైతులకు అండగా సీఎం చంద్రబాబు

తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం చంద్రబాబు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరిపి, బయ్యర్లతో చర్చించిన అనంతరమే ఈ నిర్ణయానికి వచ్చారు.

**ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ధన్యవాదాలు**

సీఎం చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ నిర్ణయంపై రైతాంగం పక్షాన పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హర్షం వ్యక్తం చేశారు. పొగాకు రైతుల సమస్యను స్వయంగా పట్టించుకుని, కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరిపి, రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చొరవ చూపిన సీఎం చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ధరల లోటు భర్తీ నిర్ణయం వల్ల పొగాకు రైతులకు గణనీయమైన ఊరట లభిస్తుందని, ఇది రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపేందుకు సీఎం చేపట్టిన కృషిని ఆయన అభినందించారు.

## శ్రీపతి నగర్ చిన్నారులకు అండగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి


భవన నిర్మాణ దాతలలో ఒకరైన పులివెలుగుల సుబ్బారావు మంగళవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి స్కూల్ భవన పరిస్థితుల గురించి వివరించారు. చిన్నారులకు విద్యను అభ్యసించేలా చేయాలని కోరగా సానుకూలంగా స్పందించిన కందుల నారాయణరెడ్డి జిల్లా కలెక్టర్ విజయ సునీతతో మాట్లాడి వారం రోజుల్లో పాఠశాల తెరిపించి ఉపాధ్యాయులను ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. తమ అభ్యర్థనను స్వీకరించి తక్షణమే సానుకూలంగా స్పందించినందుకు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి మానవత కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పొగాకు రైతుల నిరసన కార్యక్రమం పై రైతు సంఘాల నాయకులతో ఎస్పీ సమావేశం

ప్రస్తుతం సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున, శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. దీనికి స్పందించిన రైతు సంఘాల నాయకులు, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా, పోలీసు శాఖ సూచనలను పాటిస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఒంగోలు డీఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, దర్శి డీఎస్పీ బాలమురళికృష్ణ, సంబంధిత సీఐలు పాల్గొన్నారు.

## ప్రమోషన్ పై లెక్చరర్‌గా వెళ్ళిన డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు ఘనంగా వీడ్కోలు పలికిన పాఠశాల సిబ్బంది

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జులై 28)



కొమరోలు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అల్లినగరంలో స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్య ఇటీవల పదోన్నతి పై తెలుగు లెక్చరర్‌గా గిద్దలూరు హైస్కూల్ ప్లస్ కు వెళ్ళడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు, ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి పాఠశాల హెడ్మాస్టర్ మామిడి పద్మజ అధ్యక్షత వహించారు. పాఠశాల ఉపాధ్యాయులందరూ పిచ్చయ్య పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల అభ్యున్నతికి చేసిన సేవలను కొనియాడి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. హిందీ సబ్జెక్టులో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేస్తూ గత సంవత్సరం పదవ తరగతి పరీక్షలల్లో హిందీ సబ్జెక్టులో నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం, హిందీ రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గా పనిచేయడం, టెస్ట్ బుక్ రైటర్ గా పని చేయడం, ఉపాధ్యాయ యూనియన్లకు జిల్లా బాధ్యులుగా ఉంటూ పాఠశాల అభివృద్ధికి సహాయం చేయడంలో ముందుండేవారని హెడ్మాస్టర్ తెలిపారు. 8వ తరగతి విద్యార్థులను జాతీయ ఉపకార వేతన పరీక్షకు సంసిద్ధత చేయుటకు అవసరమైన స్టడీ మెటీరియల్, 10వ తరగతి విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్, విద్యార్థులకు కాపీ రైటింగ్ బుక్స్, విద్యాసామాగ్రిని తన సొంత డబ్బులతో సమకూర్చారని తెలిపారు. ఈ సందర్భంగా పిచ్చయ్య ను పాఠశాల హెడ్మాస్టర్ మరియు పాఠశాల సిబ్బంది శాలువా, పూలమాల, గిఫ్ట్‌తో ఘన సన్మానం చేసి వీడ్కోలు పలికారు. పిచ్చయ్య విద్యార్థులను ఉద్దేశించి మోటివేషనల్ స్పీచ్ ఇచ్చారు. పిచ్చయ్య తనను ఇంతగా అభిమానించి సన్మానించిన హెడ్మాస్టర్, ఉపాధ్యాయ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ మామిడి పద్మజ, జనార్ధన్ రాజు, హరికుమార్ చౌదరి, చంద్రమోహన్, శివరామ్, ఆదిలక్ష్మి, శ్రీనివాసులు, కృష్ణమూర్తి, పకీరయ్య, అశ్విని, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూలై 28)

మెగా డిఎస్సీలో జరిగిన అక్రమాలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని కోరుతూ వైసీపీ జిల్లా యువజన విభాగం ఆధ్వర్యంలో అంబేద్కర్ భవనం వద్ద నుండి చర్చి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నిరసన తెలిపారు. చర్చి సెంటర్ లోని వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ జిల్లా యువజన విభాగం నాయకులు మాట్లాడుతూ మెగా డిఎస్సీలో పలు అవకతవకలు చోటు చేసుకున్నాయని తెలిపారు. ఈ ఘటనపై సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి చుండూరి రవిబాబు, ఒంగోలు పార్లమెంటు పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న బూత్ కో కన్వీనర్ షేక్ ఖాజావలి



(షణ్ముఖ వెలుగు, కంభం, జూలై 28)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు కంభం మండలం కందులాపురం బూత్ నెం 40 కో కన్వీనర్ షేక్ ఖాజావలి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అరఫత్ నగర్‌లో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు సానుకూలంగా స్పందించారు.

# రెవెన్యూ సేవల పై ప్రజల్లో సానుకూల స్పందన పెంపొందేలా అధికారులు పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, జులై 28)

భూ సంబంధిత అర్జీలు, ఫిర్యాదులపై బాధ్యతాయుతంగా, త్వరితగతిన స్పందించినప్పుడే రెవెన్యూ సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని బోర్డు సమావేశ మందిరంలో భూ సంబంధిత రెవెన్యూ సమస్యలు, ప్రభుత్వ సేవలపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెంపొందించడం, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనాతో కలిసి ఆర్డీవోలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం తరపున చేపట్టే ప్రతి పని ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసాన్ని, సానుకూల అభిప్రాయాన్ని పెంపొందించేలా ఉండాలని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖలో పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులు, సమస్యలు, అభ్యంతరాలను ఆగస్టు 15వ తేదీలోపు పూర్తిస్థాయిలో పరిష్కరించి పెండెన్సీని "సున్నా" స్థాయికి తీసుకురావాలని ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పెండింగ్ లోవున్న అన్ని రెవెన్యూ సమస్యలను పరిష్కరించి పట్టాదారు పసుపుస్తకాలను పంపిణీ చేయాలన్నారు. మండల స్థాయిలో ప్రతి వారం, జిల్లా స్థాయిలో ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షలు నిర్వహిస్తూ అందిన ప్రతి సమస్యకు పరిష్కారాన్ని అందించాలని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ వర్చువల్ గవర్నెన్స్ విధానాన్ని సమర్థంగా అమలు చేయాలని, క్షేత్రస్థాయి పర్యటనలకు ముందస్తు ప్రణాళికతో వెళ్లడంతో పాటు అవసరమైన చోట ఆకస్మిక తనిఖీలు నిర్వహించి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. సమీక్ష సమావేశంలో రెవెన్యూ డివిజన్, మండల స్థాయిలో పెండింగ్‌లో ఉన్న బల్క్ ఇష్యూల పరిష్కారం, సెక్షన్ 22-ఏకు సంబంధించిన అన్ని దరఖాస్తులను సకాలంలో పరిష్కరించడం, పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, మ్యుటేషన్ ప్రక్రియను వేగవంతం చేయడం, అలాగే ప్రభుత్వ సేవలపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం (పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్) పెంపొందించే మూడు కీలక పనితీరు ప్రమాణాల పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ఎస్ భావన, ఎస్డీసి వెంకటపతి, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు మురళి, శిరీష, చంద్రమోహన్, చిన్నయ్య, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ వేణుగోపాల్, అన్ని మండలాల తహశీల్దార్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.




# గ్రీవెన్స్ అర్జీల నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలి

### ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీసీఎల్ఏ జయలక్ష్మి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 28)

మంగళవారం ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీసీఎల్ఏ జయలక్ష్మి అన్ని జిల్లాల కలెక్టర్లతో సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆర్ఓఆర్, అసైన్మెంట్స్, రీ సర్వే, పట్టాదారు పాస్ పుసకాల పంపిణీ, ఎల్నినో ప్రబావం పై జిల్లాల వారీగా సమీక్షించారు. ఒంగోలు కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ పి రాజాబాబు పాల్గొన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ ప్రత్యేకంగా చర్చించారు. గ్రీవెన్స్ అర్జీల నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. కలెక్టరేట్ నుంచి సంబంధిత ఆర్డీవోలు, సబ్ కలెక్టర్ కార్యాలయానికి అర్జీలను పంపించాలని ఆదేశించారు. భూములు రీ సర్వే ప్రక్రియను ఎన్ని మండలాలు పూర్తి చేశారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిగిలిన మండలాల్లో సర్వే ప్రక్రియను వేగవంతం చేసి పకడ్బందీగా నిర్వహించాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఆర్ఓఆర్ సమస్యల పైన దృష్టి సారించి పరిష్కరించాలని తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో పురోగతి పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. పిజిఆర్‌యస్‌కి సంబంధించి వచ్చిన అర్జీలను పరిశీలించి రెవిన్యూ, భూ సమస్యలు, ఫ్యామిలీ సంబంధిత సమస్యలు లాంటివి విడివిడిగా చేసి వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అవరమైన చర్యలు తీసుకోవాలని, అదే విథంగా రోజుకు రెండు విషయాల మీద దృష్టి పెట్టి వాటిని పరిష్కరించాలని సూచించారు. ఎలినినో ప్రభావం జిల్లా పై ఉండనున్నందున రైతులను అప్రమత్తం చేయాలని, నీరు తక్కువగా ఉపయోగించే ప్రత్యామ్నాయ పంటల పై మొగ్గు చూపేలా వారిలో అవగాహన పంచాలని సంబందిత వ్యవసాయ, వ్యవసాయ అనుబంద శాఖల వారికి సూచించారు. గడచిన 3, 4 సంవత్సరాలుగా ఏపి పంటలు ఎంత విస్తీర్ణంలో వేసినది వివరాలు తెలిపేలా నివేదిక సిద్దం చేయలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో గ్రీవెన్స్, భూ విభాగాల సూపరింటెండెంట్‌లు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు పాల్గొన్నారు.






## స్క్రాప్ దుకాణాల్లో ఎస్ఐ శివ కృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీలు

### అనుమానాస్పద వస్తువులు కొనుగోలు చేయొద్దని హెచ్చరిక







(షణ్ముఖ వెలుగు, కంభం, జూలై 28)

మార్కాపురం జిల్లా కంభం పట్టణ పరిధిలోని ఇనుప స్క్రాప్ కొనుగోలుదారులు, విక్రేతలు మరియు స్క్రాప్ దుకాణాల్లో కంభం ఎస్ఐ శివ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాల్లో ఉన్న స్క్రాప్ సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించగా ఎటువంటి అనుమానాస్పద లేదా చోరీ సొత్తు లభించలేదని తెలిపారు. అనంతరం దుకాణ యజమానులకు ఇనుము, రాగి, వ్యవసాయ మోటార్లు, విద్యుత్ వైర్లు, ప్రభుత్వ లేదా ప్రజా వినియోగానికి సంబంధించిన సామగ్రి వంటి అనుమానాస్పద వస్తువులను కొనుగోలు చేయరాదని సూచించారు. అలాగే స్క్రాప్ కొనుగోలు చేసే ప్రతి లావాదేవీకి సంబంధించి విక్రేత పూర్తి వివరాలు, కొనుగోలు చేసిన వస్తువుల వివరాలతో రిజిస్టర్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శివ కృష్ణారెడ్డి హెచ్చరించారు.

## మంత్రి లోకేష్‌తో భేటి అయిన ఎమ్మెల్యే దామచర్ల

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూలై 28)



తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని ఉండవల్లి నివాసంలో మంగళవారం ఉదయం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు మర్యాదపూర్వకంగా కలిసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్ భేటీ అంశాలు తెలియజేస్తూ ఒంగోలు నియోజకవర్గం, ప్రకాశంజిల్లా లోని పలు సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ప్రధానంగా జిల్లాలోని ఆంధ్రకేసరి యూనివర్సిటీ అభివృద్ధికి నిధులు, టీచింగ్ స్టాఫ్ సమస్యను తీర్చాలని కోరారు. కొత్తపట్నం మండలంలోని కే పల్లెపాలెంలోని ఎంపీపీ స్కూల్‌ని జడ్పీ స్కూల్‌గా అప్ గ్రేడ్ చేయాలని, ఒంగోలు నగరంలోని బండ్లమిట్ట గర్ల్స్ హై స్కూల్ నందు నూతన జూనియర్ కాలేజీ ఏర్పాటుకు హామీ ఇచ్చారని తెలిపారు. ఒంగోలు నగరంలోని సెంట్రల్ లైబ్రరీని ఆధునీకరించి డిజిటల్ లైబ్రరీగా మార్చుటకు నిధులు మంజూరు చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించడం జరిగిందని తెలిపారు.

## 54వ బూత్‌లో కూటమి ప్రభుత్వం సంక్షేమ విజయాల పై ఇంటింటి ప్రచారం



(షణ్ముఖ వెలుగు, కంభం, జూలై 28)

గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశానుసారం మార్కాపురం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలోని కంభం మండలం కంభం గ్రామపంచాయతీ పరిధిలోని 54వ బూత్ జుమ్మా మసీద్ సెంటర్‌లో మంగళవారం "కూటమి ప్రభుత్వం సంక్షేమ విజయాలు" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందించిన ప్రయోజనాల గురించి వివరించారు. అలాగే ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ సభ్యులు సయ్యద్ అనీస్ అహమ్మద్, ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి అతార్ షేక్ హుస్సేన్ (దాదా), సీనియర్ నాయకులు పటాన్ నాగూర్ అలీ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన అమరావతి ఛాంపియన్ ట్రోఫీ



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జూలై 28)

యర్రగొండపాలెం నియోజకవర్గ స్థాయి అమరావతి ఛాంపియన్ ట్రోఫీ 2026 క్రీడా పోటీలు ఈ రోజు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, వైపాలెంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి రాజరాజేశ్వరి ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, ప్రతి విద్యార్థి క్రీడల్లో చురుకుగా పాల్గొని ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఎంఈఓ పి ఆంజనేయులు మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించి, నిజమైన క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత విజయాలు సాధించవచ్చని తెలిపారు. ఎస్ఐ దేవకుమార్ మాట్లాడుతూ క్రీడలు వ్యక్తిలో మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. క్రీడాకారులు సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. వివిధ క్రీడాంశాల్లో ఎంపికైన క్రీడాకారులను అతిథులు అభినందించి, పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని శుభాకాంక్షలు తెలిపారు. ఏపిఆర్ఎస్ గణపవరం విద్యార్థులు చేసిన యోగా విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎస్ మల్లు నాయక్, దోర్నాల ఎంఈఓ మస్తాన్ నాయక్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బదరయ్య, క్రీడల సమన్వయకర్త జీహెచ్ఎస్ పీడీ త్రినాథ్, వివిధ పాఠశాలల పీడీలు, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.







## నేడు తిప్పిరెడ్డిపల్లె, ముదిరెడ్డిపల్లి ఎత్తిపోతల పథకం శంకుస్థాపన

రూపుదిద్దుకుంటున్న దశాబ్దాల సాగునీటి కల
ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చేతుల మీదుగా ప్రారంభం



**(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, జులై 28)**
మైదుకూరు నియోజకవర్గ రైతాంగం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా మరో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం కానుంది. తెలుగు గంగ మెయిన్ కెనాల్ నుండి తిప్పిరెడ్డిపల్లె, ముదిరెడ్డిపల్లి చెరువులకు నీటిని అందించే ప్రతిష్టాత్మక ఎత్తిపోతల పథకానికి బుధవారం ఉదయం 9 గంటలకు శంకుస్థాపన జరగనుంది. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రత్యేక చొరవ, వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ సహకారంతో ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చుతోంది. తిప్పిరెడ్డిపల్లె సమీపంలోని తెలుగు గంగ మెయిన్ కెనాల్ వద్ద ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ సంయుక్తంగా ఈ పథకానికి భూమిపూజ చేయనున్నారు.

ప్రాజెక్టు ఉపయోగాలు :
తిప్పిరెడ్డిపల్లె, ముదిరెడ్డిపల్లి గ్రామాల చెరువులు పూర్తిగా నీటితో నిండటంతో పాటు సాగునీటి సౌకర్యం గణనీయంగా మెరుగుపడుతుంది. పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగి, వేసవిలో తాగునీటి ఎద్దడి తప్పుతుంది. వేలాది ఎకరాలకు సాగునీరు అందడం ద్వారా స్థానిక రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## అటవీ ప్రాంతంలో జూద శిబిరం పై పోలీసుల మెరుపు దాడి

ఐదుగురు అరెస్ట్
రూ.25 వేల నగదు స్వాధీనం



**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జులై 28)**
మండలంలోని ఎంద్రపల్లి గ్రామ అటవీ ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న జూద శిబిరంపై పోలీసులు సంయుక్తంగా మెరుపు దాడి నిర్వహించారు. ముందస్తుగా అందిన విశ్వసనీయ సమాచారంతో యర్రగొండపాలెం సిఐ అజయ్‌కుమార్, యర్రగొండపాలెం ఎస్ఐ దేవకుమార్, పుల్లలచెరువు ఎస్ఐ సాంబశివరావు ఆధ్వర్యంలోని ప్రత్యేక పోలీసు బృందాలు అటవీ ప్రాంతాన్ని చుట్టుముట్టి ఆకస్మిక తనిఖీలు చేపట్టాయి. పోలీసుల రాకను గమనించిన కొందరు జూదరులు అక్కడి నుంచి పరారయ్యేందుకు ప్రయత్నించగా, అప్రమత్తమైన పోలీసులు ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి జూదానికి వినియోగిస్తున్న రూ.25 వేల నగదుతో పాటు ఆట సామగ్రిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పుల్లలచెరువు ఎస్ఐ సాంబశివరావు తెలిపారు. ఇటీవల అటవీ ప్రాంతాలను కేంద్రంగా చేసుకుని జూద కార్యకలాపాలు నిర్వహిస్తున్నారనే సమాచారం అందడంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలిగించే జూదం, మద్యం, గంజాయి వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల పై ఇక పై మరింత కఠిన చర్యలు కొనసాగిస్తామని హెచ్చరించారు. జూదం కారణంగా కుటుంబాలు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా సామాజిక సమస్యలు కూడా తలెత్తే ప్రమాదం ఉందని పోలీసులు పేర్కొన్నారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారి పై ఎలాంటి ఉపేక్ష ఉండదని, అటవీ ప్రాంతాలు, గ్రామ శివార్లలో తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ దాడిలో పాల్గొన్న పోలీసు సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి ఆపరేషన్‌ను విజయవంతంగా ముగించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాల పై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేసి సహకరించాలని ఎస్ఐ సాంబశివరావు ప్రజలను కోరారు.

# ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం


### హెపటైటిస్ బి నివారణకు టీకా, ముందస్తు పరీక్షలు, జాగ్రత్తలే ఉత్తమ రక్షణ
### డాక్టర్ ఎస్ మాణిక్యరావు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 28)**
హెపటైటిస్ బి అనేది కాలేయాన్ని ప్రభావితం చేసే ప్రమాదకరమైన వైరల్ వ్యాధి అయినప్పటికీ, సకాలంలో టీకా తీసుకోవడం, రక్త పరీక్షలు చేయించుకోవడం, సురక్షిత వైద్య పద్ధతులు పాటించడం ద్వారా దీనిని పూర్తిగా నివారించవచ్చని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యాధి లక్షణాలు కనిపించే వరకు వేచి ఉండకుండా అవసరమైన సందర్భాల్లో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్) జనరల్ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం హెపటైటిస్ బి వ్యాధి పై రోగులు, వారి సహాయకులు, ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీజీహెచ్ అదనపు డీఎంఈ, సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హెపటైటిస్ బి అనేది కాలేయాన్ని ప్రభావితం చేసే ప్రమాదకరమైన వైరల్ వ్యాధి అయినప్పటికీ, సకాలంలో టీకా తీసుకోవడం, రక్త పరీక్షలు చేయించుకోవడం, సురక్షిత వైద్య పద్ధతులు పాటించడం ద్వారా దీనిని పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యాధి లక్షణాలు కనిపించే వరకు వేచి ఉండకుండా అవసరమైన సందర్భాల్లో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జిజిహెచ్‌లో పని చేస్తున్న సిబ్బందికి ప్రాధాన్య క్రమంలో అందరూ హైపటైటిస్ పరీక్షలు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమానికి జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ పద్మలత అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ హెపటైటిస్ బి వ్యాధి వ్యాప్తి చెందే మార్గాలు, లక్షణాలు, చికిత్స, టీకా ప్రాముఖ్యతపై వివరించారు. ముఖ్యంగా గర్భిణులు, నవజాత శిశువులు, ఆరోగ్య సిబ్బంది, అధిక ప్రమాదంలో ఉన్నవారు తప్పనిసరిగా హెపటైటిస్ బి టీకా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వైద్యులు హెపటైటిస్ బి వ్యాధి పై రోగులు అడిగిన సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన రోగులు, వారి సహాయకులకు అవగాహన కరపత్రాలు పంపిణీ చేసి, అవసరమైన వారికి హెపటైటిస్ పరీక్షలు, టీకా గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఆర్ఎంవో డాక్టర్ మాధవీలత, ఏఆర్ఎంవో డాక్టర్ సునీల్ గవాస్కర్, జనరల్ మెడిసిన్ విభాగానికి చెందిన వైద్యులు, అనంత కుమారి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ దుర్గ అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ క్రిస్టినా, డాక్టర్ ప్రసన్న, డాక్టర్ వైజయంతి, డాక్టర్ నిర్మల, డాక్టర్ అవిలా, డాక్టర్ సుష్మిత, పిజిలు డాక్టర్ సాయిరాం, సాయికిరణ్, డాక్టర్ గోపి, డాక్టర్ భాగ్య, డాక్టర్ ప్రియాంక, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది, ఆసుపత్రి ఉద్యోగులు, రోగులు, వారి బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటింటికీ సంక్షేమ పథకాలు
## ప్రజలతో మమేకమైన గూడూరి ఎరిక్షన్ బాబు





**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, జూలై 28)**
మండలంలోని చెరువుకొమ్ము తాండ, బాలాజీ తాండ, సంగం తాండ గ్రామాలలో నిర్వహించిన ఇంటింటికీ తెలుగు దేశం కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా కలుసుకుని, పార్టీ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ ప్రజలకు వివరించి, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి హామీ ఇచ్చారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి గుడిలో గ్రామ సంక్షేమం కోసం పూజలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన చెరువుకొమ్ము తాండ గ్రామానికి చెందిన 4 కుటుంబాలకు చెందిన 15 మంది వైసీపీ కార్యకర్తలు గూడూరి ఎరిక్షన్ బాబు గారి సమక్షంలో పసుపు కండువా కప్పుకొని తెలుగుదేశం పార్టీలో చేరారు. చెరువుకొమ్ము తాండకు చెందిన కోటమ్మ వికలాంగులైన తన కుమారుడు, కుమార్తెలకు తన సొంత నిధులతో ట్రై సైకిళ్లు అందజేస్తానని గూడూరి ఎరిక్షన్ బాబు హామీ ఇచ్చారు. అలాగే, సిద్ధిళావస్థలో ఉన్న పోలేరమ్మ తల్లి గుడి మరమ్మతుల కోసం తన సొంత నిధుల నుంచి రూ. 1,00,000 విరాళంగా ప్రకటించి, గ్రామ ప్రజల అభినందనలు అందుకున్నారు. అనంతరం నిర్వహించిన గ్రామ సమావేశంలో గత రెండేళ్లుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో యర్రగొండపాలెం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు, అమలవుతున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం మండల టీడీపీ అధ్యక్షులు మేకల వలరాజు, సంఘం తాండ గ్రామ పంచాయతీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## నకిలీ పెట్టుబడి కంపెనీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సీఐ అజయ్ కుమార్




**(షణ్ముఖ వెలుగు, ఎర్రగొండపాలెం, జులై 28)**
కొంత మంది వ్యక్తులు వివిధ కంపెనీల పేర్లను ఉపయోగిస్తూ, ప్రజలను ఆకర్షించే విధంగా కొంత మొత్తాన్ని డిపాజిట్ చేస్తే, నిర్ణీత కాలంలో రెట్టింపు మొత్తాన్ని చెల్లిస్తామని హామీలు ఇస్తూ డబ్బులు వసూలు చేసి మోసం చేస్తారు. ఇలాంటి ఆకర్షణీయమైన హామీలను నమ్మి ప్రజలు తమ కష్టార్జిత సొమ్మును తెలియని వ్యక్తులు లేదా అనుమానాస్పద కంపెనీల వద్ద పెట్టుబడిగా పెట్టి మోసపోవద్దని యర్రగొండపాలెం సిఐ అజయ్‌కుమార్ సూచించారు. మంగళవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ ఇటువంటి సంస్థలు లేదా వ్యక్తులు మొదట్లో కొంత మొత్తాన్ని తిరిగి చెల్లించి ప్రజల్లో నమ్మకం కలిగించినప్పటికీ, ఆ తర్వాత పెద్ద మొత్తాలను సేకరించి మోసం చేసే అవకాశం ఉన్నందున ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. పెట్టుబడి పెట్టే ముందు సంబంధిత కంపెనీ, సంస్థ యొక్క చట్టబద్ధత, రిజిస్ట్రేషన్, అనుమతులు మరియు విశ్వసనీయతను పూర్తిగా పరిశీలించిన తరువాతే నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఇలాంటి సంస్థలు లేదా వ్యక్తుల చేతిలో ఎవరైనా మోసపోయినట్లయితే, ఆలస్యం చేయకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. అందిన ఫిర్యాదులను స్వీకరించి, వాస్తవాలను పరిశీలించి, నేరం జరిగినట్లు తేలితే చట్ట ప్రకారం కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేపడతామని స్పష్టం చేసారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి "తక్కువ సమయంలో డబ్బు రెట్టింపు" వంటి అత్యాశపూరిత హామీలను నమ్మకుండా తమ కష్టార్జిత సొమ్మును కాపాడుకోవాలని ఆయన సర్కిల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవు - ఎస్ఐ శివకృష్ణారెడ్డి

**(షణ్ముఖ వెలుగు, కంభం, జూలై 28)**
జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు కంభం పట్టణంలోని బస్టాండ్ నుండి కాంప్లెక్స్ రోడ్డు వరకు అక్రమ రోడ్డు ఆక్రమణలను కంభం ఎస్ఐ శివకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తొలగించారు. ఈ సందర్భంగా రహదారులపై వ్యాపారం నిర్వహిస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న వారిని హెచ్చరించి, భవిష్యత్తులో రోడ్లను ఆక్రమించవద్దని సూచించారు. ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు లేకుండా సాఫీగా రాకపోకలు సాగేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. రోడ్లను ఆక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు కంభం పట్టణంలోని బస్టాండ్ నుండి కాంప్లెక్స్ రోడ్డు వరకు అక్రమ రోడ్డు ఆక్రమణలను కంభం ఎస్ఐ శివకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తొలగించారు. ఈ సందర్భంగా రహదారుల పై వ్యాపారం నిర్వహిస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న వారిని హెచ్చరించి, భవిష్యత్తులో రోడ్లను ఆక్రమించవద్దని సూచించారు. ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు లేకుండా సాఫీగా రాకపోకలు సాగేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. రోడ్లను ఆక్రమించే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.







# పులుల సంరక్షణ పై విద్యార్థుల్లో చైతన్యం

▶ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా కృష్ణవేణి హైస్కూల్‌లో అవగాహన

▶అటవీశాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు

▶పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

▶డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మంగే నాయక్

▶విద్యతో పాటు సామాజిక బాధ్యతకు ప్రాధాన్యం – ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణ





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జులై 28)

ప్రపంచ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రసన్న జ్యోతి ఆదేశాల మేరకు అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎర్రగొండపాలెంలోని కృష్ణవేణి హైస్కూల్‌లో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మంగే నాయక్ మాట్లాడుతూ, పులుల సంరక్షణ, అటవీ సంపద పరిరక్షణ, జీవవైవిధ్య ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, పులులు అడవుల పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.

**సృజనాత్మకతకు వేదికగా పోటీలు....**

వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పర్యావరణ పరిరక్షణపై తమ ఆలోచనలను ప్రతిబింబించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు దాసయ్య, కృష్ణ చైతన్యతో పాటు అటవీ శాఖ సిబ్బంది అభినందించి ప్రోత్సహించారు.

**ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని అవసరం**

కృష్ణవేణి హైస్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన పెంపొందించే కార్యక్రమాలు నేటి అవసరమని అన్నారు. విద్యతో పాటు సామాజిక బాధ్యతను పెంపొందించే కార్యక్రమాలకు కృష్ణవేణి విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తాయని, భవిష్యత్తులో కూడా అటవీ శాఖతో కలిసి ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడం పట్ల డైరెక్టర్లు రామకృష్ణ, శ్రీధర్ గుప్తా హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థులకు ఉపయోగపడే అవగాహన కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్‌చార్జ్ అబ్దుల్ రహ్మాన్, వైస్ ప్రిన్సిపాల్ జెవి రామకృష్ణ, ఏఓ రాము నాయక్, ఫ్లోర్ ఇన్‌చార్జిలు అరుణ, కృష్ణకుమారి, మహాలక్ష్మి, అకౌంటెంట్ రమాదేవి, ఉపాధ్యాయులు, అటవీశాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

---

## 15వ డివిజన్‌లో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 28)

రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం"కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం ఒంగోలు నగరంలోని 15వ డివిజన్ అన్నవరప్పాడు 170 బూత్ నందు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేసి వివరించారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్, చింతపల్లి గోపీచంద్, యాలటూరి రవి, సతీష్, అరుణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

---

# కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

## 30, 31 తేదీల్లో కలెక్టరేట్ వద్ద ధర్నా




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూలై 28)

కనీస వేతనాలు, పరిశ్రమలలో కార్మిక చట్టాలు అమలు, అసంఘటిత కార్మికులకు సంక్షేమ పథకాల అమల కోసం ఈనెల 30, 31 తేదీలలో సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద కార్మికులకు కనీస వేతనాలు, పరిశ్రమలలో కార్మిక చట్టాలు, అసంఘటీత కార్మికులకు సంక్షేమ పథకాల అమలు చేసుకునేందుకు కార్మికవర్గం అంతా కదలాలని ఈ నెల 30 31 తేదీల్లో జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. కనీస వేతనాలు అమలు కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో కందుకూరు నుండి ప్రారంభమైన ప్రచార జాతా గుడ్లూరు నుండి ఉలవపాడు చేరింది. ఉలవపాడు లోని సింగరాయకొండ బస్టాండ్ సెంటర్‌లోని ఆటో స్టాండ్ వద్ద కార్మికులను ఉద్దేశించి జి వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఉలవపాడు మండలం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కొత్త పరిశ్రమలు వస్తున్నాయని, ఆక్వా హెచరీలు ఉన్నాయని అన్నారు. కనీస వేతనాలు, పిఎఫ్ఈఎస్ఐ వంటి కార్మిక చట్టాలు అమలకు నోచుకోవట్లేదన్నారు. ఎనిమిది గంటల పని స్థానంలో 12 గంటలు పని చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అదనపు నాలుగు గంటలకు ఓటి చెల్లించాల్సి ఉండగా, యజమానులు కార్మికులకు చెల్లించకుండా అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. ఆటో, ముఠా, భవన నిర్మాణ కార్మికులకు భద్రత చట్టం లేదని, సంక్షేమ పథకాలు అమలు కాలేదని తెలిపారు. కార్మిక సమస్యల సాధన కోసం 30, 31 తేదీలలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు హాజరుకావాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయూ జిల్లా నాయకులు జీవీబీ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఉలవపాడు మండల నాయకులు ఎస్ డి జహీర్, భాషా, చిలకా శ్రీనివాసులు, నేలటూరి తిరుపాలు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



---

# అదనపు ప్రయోజనం పై సమగ్ర మదింపు జీవీఏ పై అధికారులకు కలెక్టర్ ఆదేశం



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 28)

ప్రజలకు, వివిధ రంగాలలోని తయారీదారులకు కలిగే అదనపు ప్రయోజనం (గ్రాస్ వ్యాల్యూ ఎడిషన్–జీవీఏ) పై సమగ్రంగా మదింపు చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. ఈ దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. రాష్ట్ర ప్రణాళికా శాఖ ప్రిన్సిపుల్ సెక్రటరీ పీయూష్ కుమార్ మంగళవారం ప్రకాశం, కాకినాడ, విశాఖపట్నం జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ రంగాలలోని ప్రజలకు మరింత ప్రయోజనం కలిగేలా అధికారులలో సామర్థ్యం పెంపునకు తొలి విడతగా ఈ జిల్లాలలో నిర్వహించిన ప్రత్యేక శిక్షణ తరగతుల ప్రయోజనంపై ఆయన ఆరా తీశారు. జిల్లాల, రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీడీపీ, జీఎస్‌డీపీ) పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని ప్రస్తావించారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్షేత్రస్థాయి సిబ్బందికి, అధికారులకు 15 రోజులపాటు నిర్వహించిన శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. వివిధ రంగాలలో జివిఏ మదింపునకు నిర్దిష్ట టెంప్లెట్స్ కావాలని కోరారు. అనంతరం అధికారులతో కలెక్టర్ చర్చించారు. రంగాల వారీగా మరింతగా జీవీఏ పెంపునకు తీసుకోవలసిన ప్రత్యేక చర్యలపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పహలే ఇండియా ఫౌండేషన్ ప్రతినిధి ఆశిష్ వర్చువల్‌గా పాల్గొనగా జిల్లా స్థాయిలో సిపిఓ సుధాకర్‌రెడ్డి, డీఈవో రేణుక, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, గనులు, భూగర్భవనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, డీఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



---

## ఏబీఎం యూపీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఈఓ







(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 28)

పట్టణంలోని ఏబీఎం యూపీ పాఠశాలను మార్కాపురం జిల్లా విద్యాశాఖ అధికారి సామా సుబ్బారావు మంగళవారం సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులు ఎంతమంది ఉన్నారు, ఎంత మంది హాజరయ్యారు అనే విషయాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మొత్తం 7 మంది ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా కేవలం ఇద్దరు మాత్రమే ఉండడాన్ని ఆయన గమనించారు. మిగిలిన వారిని కూడా త్వరలో భర్తీ చేస్తామన్నారు. ఈయన వెంట ఎంఈవో బి వి రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## మానసిక స్థితి సరిగా లేక, అనుమానంతో భార్యను నరికి చంపిన భర్త

ముత్రాయపల్లెలో దారుణం

అక్కడికక్కడే మృతిచెందిన సాలమ్మ

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న

మైదుకూరు అర్బన్ పోలీసులు





(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, జులై 28)

మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్రాయపల్లె గ్రామంలో మంగళవారం దారుణ సంఘటన చోటుచేసుకుంది. మానసిక రుగ్మత (మెంటల్ డిజార్డర్), తీవ్రమైన అనుమానంతో ఓ వ్యక్తి తన భార్యను దారుణంగా హత్య చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ముత్రాయపల్లె గ్రామానికి చెందిన దాదన్న గారి సాలమ్మ (40), ఆమె భర్త ఎల్లయ్య దినసరి కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. భర్త ఎల్లయ్య గత కొంతకాలంగా మానసిక సమస్యలతో బాధపడుతుండటంతో పాటు, భార్య ప్రవర్తన పై అనుమానం పెంచుకున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో ఇంటి వద్ద వీరిద్దరి మధ్య గొడవ జరిగింది. తీవ్ర ఆగ్రహానికి లోనైన ఎల్లయ్య భార్య సాలమ్మ తల పై నరకడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. మృతురాలికి ఒక కుమారుడు శ్రీకర్, ఇద్దరు కుమార్తెలు వర్షిత, వైష్ణవి ఉన్నారు. సమాచారం అందుకున్న వెంటనే మైదుకూరు అర్బన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. నిందితుడి మానసిక స్థితి, హత్యకు గల పూర్తి కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు సీఐ రమణారెడ్డి తెలిపారు.

## విద్యా ప్రదాత పంగా నరసింహారెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా నివాళులు



(షణ్ముఖ వెలుగు, బద్వేలు, జులై 28)

సాయి చైతన్య హైస్కూల్, గౌతమ్ జూనియర్ కళాశాల విద్యాసంస్థల వ్యవస్థాపకులు, విద్యాప్రదాత స్వర్గీయ పంగా నరసింహారెడ్డి 7వ వర్ధంతి వేడుకలను విద్యాసంస్థల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సభలో యాజమాన్యం, అధ్యాపకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యారంగానికి ఆయన చేసిన సేవలను, పేద విద్యార్థుల పట్ల ఆయనకున్న ఆదరణను కొనియాడారు. నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా వారి ఆశయ సాధనలో భాగంగా విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, పెన్నులు తదితర విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. అంతేగాక తెలుగు గంగలోని అనాథ శరణాలయంలోని వృద్ధులకు అన్నదానం చేయడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంగా నరసింహారెడ్డి విద్యాసంస్థల గౌరవ సలహాదారులు డాక్టర్ వెంకట సుబ్బారెడ్డి, కరస్పాండెంట్ పంగా సౌజన్యలక్ష్మి, వారి కుటుంబ సభ్యులు, విద్యా సంస్థల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## లోకోస్ పై వీఓఏల శిక్షణ కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జులై 28)

పుల్లలచెరువు మండలంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో లోకోస్ వీఓఏల మండల స్థాయి శిక్షణా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. గ్రామీణాభివృద్ధి శాఖ, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణలో మండలంలోని వీఓఏలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎపిడి మాట్లాడుతూ లోకోస్ ఈ గవర్నెన్స్ అప్లికేషన్ వినియోగం, స్వయం సహాయక సంఘాల లావాదేవీల డిజిటలైజేషన్, సభ్యుల వివరాల నమోదు, రుణాల నిర్వహణ, ఆర్థిక లావాదేవీల పారదర్శకత, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. లోకోస్ ద్వారా గ్రామీణ మహిళా సంఘాల నిర్వహణ మరింత సులభతరం అవుతుందని, అన్ని రికార్డులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం ద్వారా పారదర్శకత పెరుగుతుందని అధికారులు తెలిపారు. వీఓఏలు యాప్‌ను సమర్థవంతంగా వినియోగించి గ్రామ స్థాయిలో సంఘాలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటయ్య, సీసీ ఎలీషా, శ్రీను, వీఓఏలు పాల్గొన్నారు.

## పొదిలి బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా బొడిగారి వెంకటేశ్వర్లు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 28)

పొదిలి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా బొడిగారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా ఇనగంటి శైలజ, కార్యదర్శిగా షేక్ సలీం భాష, కోశాధికారిగా బొమ్మరాజు ఆదిలక్ష్మి, సంయుక్త కార్యదర్శిగా బి మణికంఠ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బొమ్మరాజు సురేష్ కుమార్, ఎం వెంకట కిషోర్, ఎస్ కే ఖాదరవలి, ఎస్‌కె సఫిన్, బొడిగారి యశ్వంత్, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఎల్‌నినో సవాల్‌కు ముందస్తు వ్యూహం

- ఎల్‌నినోపై రైతులు ఆందోళన చెందొద్దు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి
- రైతులకు అండగా జిల్లా యంత్రాంగం
- ముందస్తు చర్యలతో ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొంటాం
- నీటి సంరక్షణ నుంచి పంటల బీమా వరకు సమగ్ర కార్యాచరణ
- శాస్త్రీయ, సహజ సాగు విధానాలతో నష్టాలను తగ్గించడమే లక్ష్యం
- వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులకు ఆదేశాలు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, జులై 28)

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాల నేపథ్యంలో వైఎస్ఆర్ కడప జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర కార్యాచరణను అమలు చేస్తున్నామని, రైతులు నిర్భయంగా శాస్త్రీయ, సహజ సాగు పద్ధతులను అనుసరిస్తూ ప్రభుత్వ సూచనలను పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో వ్యవసాయ, ఉద్యానవన, ప్రకృతి వ్యవసాయం, పశుసంవర్ధక, సూక్ష్మ సాగునీటి యాజమాన్య శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ జిల్లాలకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేస్తోందని, వాటి ప్రకారం జిల్లాలో ఇప్పటికే ముందస్తు చర్యలు ప్రారంభించామని తెలిపారు. రైతులు వదంతులను నమ్మకుండా వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, కృషి విజ్ఞాన కేంద్రాల నిపుణుల సూచనలను పాటించాలని సూచించారు. జిల్లాలో ప్రతి రైతుకు శాస్త్రీయ సలహాలు, సాంకేతిక సహాయం, ప్రభుత్వ రాయితీలు, పంటల బీమా, ప్రత్యామ్నాయ పంటల సాగు విధానాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు. వర్షాభావ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. జూలై నెలలో రాష్ట్రవ్యాప్తంగా 69 శాతం వర్షపాతం లోటు నమోదైందని, రానున్న నెలల్లో కూడా వర్షాభావ పరిస్థితులు కొనసాగే అవకాశాలు ఉన్నందున ప్రతి మండలంలో అప్రమత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**నీటి సంరక్షణకు ప్రాధాన్యం**

నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పరిరక్షణ, భూమిలో తేమ నిల్వ, సూక్ష్మ సాగునీటి విధానాల అమలు, బోర్ల వినియోగం, ఫార్మ్ పాండ్‌ల ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. రైతులకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడి, ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని ఆదేశించారు.



**సహజ వ్యవసాయానికి ప్రోత్సాహం**

అరటి, చీనీ వంటి ఉద్యాన పంటల్లో సహజ వ్యవసాయ విధానాలను విస్తరించాలని, జీవ ఎరువులు, నవధాన్యాలతో తయారుచేసిన జీవామృతాలు, వేపపిండి కషాయం వంటి సహజ పద్ధతులను రైతులకు చేరవేయాలని సూచించారు. సాగు ఖర్చులు తగ్గిస్తూ దిగుబడులు పెంచే శాస్త్రీయ విధానాలపై రైతులకు విస్తృత శిక్షణ ఇవ్వాలని పేర్కొన్నారు.

**జలధార-జలహారతి కార్యక్రమం వేగవంతం**

జిల్లాలో అమలవుతున్న జలధార-జలహారతి కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి ప్రతి నీటి వనరును సంరక్షించాలని, నీటి వృథాను నివారించేలా గ్రీన్ మ్యాట్, సూక్ష్మ సాగునీటి పద్ధతులను విస్తృతంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి రైతు పొలంలో ఫార్మ్ పాండ్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీల పై అవగాహన కల్పించాలని సూచించారు.

**పశుసంవర్ధక రంగానికీ రక్షణ చర్యలు**

పశుగ్రాస నిల్వలు, పశువైద్య సేవలు, గోకులం షెడ్ల నిర్వహణ, పాడి పరిశ్రమ, కోళ్ల పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**రైతులకు భరోసా**

రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, వ్యవసాయ శాస్త్రవేత్తలు సమన్వయంతో పనిచేస్తున్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. శాస్త్రీయ సూచనలు పాటిస్తూ ప్రభుత్వ సహకారాన్ని వినియోగించుకోవాలి. ప్రతి రైతుకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుంది అని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఏపీ సీఎన్ఎఫ్ డీపీఎం ప్రవీణ్ కుమార్, పశుసంవర్ధకశాఖ అధికారి శ్రీనివాసులు, ఉద్యానశాఖ ఉపసంచాలకుడు హరిప్రసాద్, ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటరమణ, ఎల్డీఎం జనార్దనం, వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎ ప్రభాకర్‌రెడ్డి, శాస్త్రవేత్త డాక్టర్ కె సునీల్ కుమార్, కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ బి శిల్పకళ, డీఏఏటీ కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎన్ కృష్ణప్రియతో పాటు వ్యవసాయ అనుబంధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు లేని ప్రొద్దుటూరు పోలీసుల ప్రధాన లక్ష్యం

### గంజాయి అమ్మినా, తాగినా కఠిన చర్యలు తప్పవు
### వన్ టౌన్ సీఐ కొండారెడ్డి హెచ్చరిక
### సమాచారం ఇచ్చేందుకు '1972' టోల్ ఫ్రీ నంబర్ వినియోగించుకోవాలి
### పెన్నా నగర్‌లో 'ఈగల్ టీమ్' ఆధ్వర్యంలో విస్తృత అవగాహన సదస్సు

(షణ్ముఖ వెలుగు, ప్రొద్దుటూరు, జులై 28)







యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, ఇతర మాదకద్రవ్యాల (డ్రగ్స్) పట్ల ప్రజలు చైతన్యవంతంగా ఉండాలని, ప్రొద్దుటూరు పట్టణాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడమే పోలీసు శాఖ ముఖ్యాశయమని ప్రొద్దుటూరు ఒకటో పట్టణ సీఐ కొండారెడ్డి స్పష్టం చేశారు. వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్పీ నచికేత్ ప్రొద్దుటూరు ఏఎస్పీ విభూ కృష్ణ సమర్థవంతమైన నాయకత్వం మరియు



ఆదేశాల మేరకు... వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెన్నా నగర్‌లో 'ఈగల్ టీమ్' ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కొండారెడ్డి మాట్లాడుతూ సమాజానికి గంజాయి ఒక మహమ్మారిలా మారింది. కొందరు అక్రమార్కులు స్వార్థం కోసం యువతను, విద్యార్థులను వ్యసనాల వైపు మళ్లిస్తున్నారు. గంజాయి విక్రయించినా, రవాణా చేసినా లేదా సేవించినా అటువంటి వారిపై 'పీడీ యాక్ట్' సహా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఘాటుగా హెచ్చరించారు.

**ప్రజల భాగస్వామ్యంతోనే మాదకద్రవ్యాల నిర్మూలన :**

ప్రజల సహకారం లేకుండా డ్రగ్స్ రహిత సమాజం సాధ్యం కాదని సీఐ పేర్కొన్నారు. మీ నివాస ప్రాంతాలలో లేదా పరిసరాల్లో ఎవరైనా గంజాయి సరఫరా చేస్తున్నా, గుట్టుచప్పుడు కాకుండా సేవించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు.

**సమాచారం అందించేందుకు ప్రత్యేక మార్గాలు :**

1972 (మాదకద్రవ్యాల నిరోధక ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్). డయల్ 100, 112 లేదా నేరుగా ప్రొద్దుటూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవచ్చు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను పూర్తిగా రహస్యంగా ఉంచుతాం. వారి భద్రతకు పోలీసు శాఖ పూర్తి పూచీ పడుతుంది. అంతేకాకుండా, సమాజ శ్రేయస్సు కోసం ధైర్యంగా ముందుకు వచ్చి అక్రమ రవాణాను పట్టించే పౌరులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగిన నగదు ప్రోత్సాహకం కూడా అందిస్తానని సీఐ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీమ్ సభ్యులు, స్థానిక పోలీస్ సిబ్బంది, వార్డు ప్రజలు, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

## ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యేలను నిలదీయాలి

### దళితనేత నీలం

(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జులై 28)

ఈ నెల 27 నుంచి రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించిన ఇంటింటికి దేశం కార్యక్రమంలో దేశం ఎమ్మెల్యేలను ఎస్సీ, ఎస్టీ, బీసీలు నిలదీయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేందర్ రావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం చీమకుర్తి పోలీస్ స్టేషన్కు ఒక కేసు విషయమై వచ్చిన నీలం బాధితులతో కలిసి అంబేద్కర్ విగ్రహం వద్ద కూటమి ప్రభుత్వ పాలనపై మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీలకు ఇచ్చిన హామీలు అనే అంశంపై నీలం నాగేంద్రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం రద్దు చేసిన ఎస్సీ ఎస్టీ బీసీల 27 సంక్షేమ పథకాలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కుచ్చుటోపి పెట్టింది అన్నారు. మాల, మాదిగ, రెల్లి, బీసీ, ఎస్టీ కార్పొరేషన్లకు కూడా 24-25 ఆర్థిక సంవత్సరంలో యాక్షన్ ప్లాన్ కోట్లాది రూపాయలు విడుదలదళ చేసి కూడా రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. అలాగే 25-26 ఆర్థిక సంవత్సరానికి మరల యాక్షన్ ప్లాన్ విడుదల చేసి బాహుబలి సెట్టింగులు పెట్టి మంత్రులు, ఎమ్మెల్యేలు రాష్ట్రవ్యాప్తంగా సబ్సిడీ రుణాలు ఇస్తున్నట్లు ఫోటోలు దిగి ఎస్సీ ఎస్టీలకు పైసా కూడా ఇవ్వలేదన్నారు. బ్యాంకులతో సంబంధం లేకుండా నిరుద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఎన్ఎస్ఎఫ్‌డిసి, ఎన్ఎస్‌టిఎఫ్‌డిసి, ఎన్‌బిసిఎఫ్‌డిసి లాంటి పథకాలకు నిధులు లేకుండా మూడవ సంవత్సరంలో కూడా మంగళం పాడారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాంతర వివాహ నిధులు రాష్ట్రంలో ఒక్కరికి కూడా ఇవ్వకుండా ఆన్లైన్ అంటూ గ్రామ సచివాలయాలకు పంపించి లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం అరుంధతి నక్షత్రం చూపిస్తుందన్నారు. ఎస్సి, ఎస్టిలకు 50 ఏళ్లకే వృద్ధాప్య పెన్షన్లు ఇస్తామంటూ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పి మూడేళ్లు అవుతున్న రాష్ట్రంలో ఒక్కరికి కూడా ఎస్సీ ఎస్టీ వృద్ధాప్య పెన్షన్ ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం దగా చేస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీ యాక్ట్ కేసుల్లో కేసులు కట్టకుండా ఎఫ్ ఐ ఆర్ లు కట్టినా అగ్రకులాలచే కౌంటర్ కేసులు పెట్టిస్తూ ఎస్సి, ఎస్టీల హక్కులకు, రక్షణకు కూటమి ప్రభుత్వం తూట్లు పడుతుందన్నారు. అమరావతికి,రామాయపట్నం పోర్టులకి వేలాది ఎకరాలు భూ సమీకరణ చేస్తూ ఎస్సీ, ఎస్టీ స్మశాన భూములకు జీవోలు ఇచ్చి కూడా ఒక్క గ్రామంలో స్మశానం భూమి ఇవ్వలేదన్నారు. కూటమి ప్రభుత్వం పట్టణాలలో డిట్కో ఇల్లు కేటాయిస్తామని చెప్పి కట్టిన ఇల్లు కూడా ఎస్సీ, ఎస్టీలకు కేటాయించడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ బీసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చాపచుట్టి పెన్షన్ల పంపిణీ సంక్షేమం అని సంకలు కొట్టుకుంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులకు బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా నిరుద్యోగ భృతి ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం నయవంచనకు పాల్పడుతుందన్నారు. కావున ఈ నెల 27 నుండి రాష్ట్రంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఇళ్లకు రాబోతున్న ఎమ్మెల్యేలను తెలుగుదేశం నాయకులను ఎస్సీ, ఎస్టీ బీసీ ప్రజలు తమ పథకాల అమలుపై నిలదీయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేందర్ రావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి దళిత బహుజన ఫ్రంట్ అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, మేడికొండ మురళి, పత్రా బంగారం, తదితరులు ఉన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com